## 323 క్రైస్తవ పశ్చాత్తాపము

రా – అఠాణ తా–ఆది

రావయ్య యేసునాథా – మా – రక్షణమార్గము – నీ = సేవc జేయ మమ్ముc – జేపట్టుటకు ॥రావయ్య॥

1. హద్దు లేక మేము – ఇల – మొద్దులమై యుంటిమి –మా = కొద్ది బుద్ధులన్ని– దిద్ది రక్షింపను ॥రావయ్య॥
2. నిందు వేదుకతోను – మమ్ము – బెందువడక చేసి – మా = గండంబు లన్నియు – ఖండించుటకు ॥రావయ్య॥
3. మేర లేని పాపము – మాకు – భారమైన మోపు – నీవు = దూరంబుగాc జేసి – దారిc జూపుటకు ॥రావయ్య॥
4. పాపుల మయ్య మేము – పరమ – తండ్రిని గానకను – మా = పాపంబు లన్నియుc – పారc దోలుటకు ॥రావయ్య॥
5. అందమైన నీదు – పరమానంద పురమందు = మే మందరముజేరి ఆనందించుటకు ॥రావయ్య॥

## 324 పాప పశ్చాత్తాపము

రా – నాధనామక్రియ తా–రూపకము

ఏ ముఖంబుతోడ వత్తు – యేసు నాధనీదు మ్రోల = కావరించి నిన్నుమఱచి – యేక మైతి బామరులతో – నేడి దారి నిన్నుc జేర – నేమో తెలియదాయెను ॥ఏ ముఖంబు॥

1. నీచ పాప వర్తనంబు – పేచ మెల్లc బాపి ముందు = కాచి పెంచి నియము నిష్ఠ – లాచరణము నిలుపుకొరకు – దోషభార మెల్ల బాపc – బూచినీ దె నిజముగా ॥ఏ ముఖంబు॥
2. తుట్టతుదకు నిన్ను c జేరc – గట్టినాcడం గంకణమును = వట్టిమాటకాదు నిజము పట్టి – నడుపు పరమ పురికిc – బట్టికొనుమునాదు చేయి – మట్టి పాలు కాకమునుపే ॥ఏ ముఖంబు॥

*– జొన్నకూటి దేవదానం*



## 325 పాపి మరలుట

రా – కమాసు (చాయ : భీకరుండౌ) తా–త్రిపుట

నన్ను దిద్దుము చిన్న ప్రాయము – సన్నుతుండగు నాయనా = నీవు – కన్న తండ్రి వనుచు నేను – నిన్ను c జేరితి నాయనా ॥నన్ను॥

1. దూరమునకుc బోయి నీ దరిc – జేర నైతిని నాయనా = నేను కారు మూర్ఖపు పిల్లనై కా – రడవిc దిరిగితి నాయనా ॥నన్ను॥
2. మంచి మార్గము లేదు నాలో – మరణ పాత్రుండ నాయనా =నేను వంచితుండ నైతిని ప్ర– పంచమందున నాయనా ॥నన్ను॥
3. చాల మారులు తప్పిపోతిని – మేలు గానక నాయనా = నా – చాల మొఱల నాలకించుము – జాలిగల నా నాయనా ॥నన్ను॥
4. జ్ఞాన మంతయుc బాడుచేసి – కాన నైతిని నాయనా నీవు – జ్ఞానము గల తండ్రి వంచు – జ్ఞప్తి వచ్చెను నాయనా ॥నన్ను॥
5. కొద్ది నరుcడను దిద్ది నను నీ – యొద్దc జేర్చుము నాయనా = నీ – యొద్దc జేర్చి బుద్ధి చెప్పుము – మొద్దు నైతిని నాయనా ॥నన్ను॥
6. ఎక్కడను నీవంటి మార్గము – నెఱుcగ నైతిని నాయనా = నీ – ఱెక్క చాటున నన్ను c జేర్చి – చక్కపరచుము నాయనా ॥నన్ను॥
7 శత్రువగు సాతాను నన్ను – మిత్రు c జేయను నాయనా = యెన్నో సూత్రములు గల్పించెను నా – నేత్రముల కో నాయనా ॥నన్ను॥
8. వాసిగా నేc బాపలోకపు – వాసుcడ నో నాయనా = నీ – దాసులలో నొకనిగా ననుc జేసి కావుము నాయనా॥నన్ను॥

*–ముంగమూరి దేవదాసు*

## 326 క్రీస్తును నమ్ముట

రా – ముఖారి (చాయ : సీయోను కన్య) తా–ఆట

నమ్మితి నయ్యా యేసయ్యా నీ పాదములే – నమ్మితి నయ్యా యేసయ్యా = నమ్మితి నయ్య నా – నెమ్మదిలో నిన్ను – నిమ్ముగc గృప నాపైc – గుమ్మరించుము వేగ ॥నమ్మితి॥

1. పాప భార మనెడు – మోపు మోయcగ లేక – కాపు నీవె యని నీ – దాపు జేరిన నేను ॥నమ్మితి॥